గుప్తనిధుల కోసం తవ్వకాలు



గొయ్యి తవ్విన ప్రదేశం

నెన్నెల, మార్చి 3 : మండలంలోని కుష్నపల్లి అటవీ ప్రాంతంలోని కమ్మ ర్‌పల్లి పోషమ్మ ఆలయ సమీపంలో శనివారం గుర్తు తెలియని దుండగులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపి నట్లు తెలుస్తున్నది. పెద్ద నారేప చెట్టు పక్కన రెండు మీటర్ల వెడల్పుతో మీటర్ లోతు వరకు గొయ్యి తవ్వారు. నిమ్మకాయలు, బూడిద గుమ్మడి కాయలతో పూజలు చేసినట్లు కనిపిస్తు న్నది. గతంలోనూ ఇక్కడ తవ్వకాలు జరిపినట్లు ఆనవాళ్లున్నాయి.

ముగిసిన ఎంజేపీ సెట్

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారి

మంచిర్యాల అర్బన్, మార్చి 3 : మహాత్మా జ్యోతిబాపూలే గురుకు లాల్లో 6, 7 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఎంజేపీ బ్యాక్‌లాగ్ సెట్ ప్రశాంతంగా ముగి సింది. జిల్లా వ్యాప్తంగా 1975 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1768 విద్యార్థులు పరీక్షల కు హాజరై నట్లు జిల్లా కన్వీనర్ శ్రీధర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలను జిల్లా అబ్జర్వర్ తిరుపతిరెడ్డితో కలిసి పరిశీలించారు.

'జీరో' బిల్లుల పంపిణీ

బిల్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వేణు

సీసీసీ నస్పూర్, మార్చి 3: గృహ జ్యోతి పథకం నిరుపేదలకు ఓ వర మని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు పేర్కొన్నారు. ఆదివారం నస్పూర్‌లోని పలు గృహాలకు విద్యుత్ శాఖ ఏఈ రామ్మూర్తితో కలిసి ఆయన గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లు లను పంపిణీ చేశారు.

తాండూర్‌లో..

జీరో బిల్లు అందజేస్తున్న ఏఈ ప్రభాకర్

తాండూర్, మార్చి 3 : గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు బిల్లులను శని వారం రాత్రి తాండూర్‌లోని కొత్త గుడిసెలు కాలనీలో విద్యుత్ శాఖ అధి కారులు, సిబ్బంది పంపిణీ చేశారు. గృహజ్యోతి పథకం నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు మండల కార్యాల యాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్ కుమార్, జేఎల్ఎం నరేశ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

డా. ప్రవీణ్‌ను సన్మానిస్తున్న నాయకులు

కాసిపేట, మార్చి 3 : కాసిపేట మండ లంలోని కోనూర్‌కు చెందిన కీళ్ల ఎము కల వైద్య నిపుణుడు బుద్దె ప్రవీణ్ కుమార్‌ను మంచిర్యాలలోని ప్రవీణ్ దవాఖానలో నాయకులు సన్మానిం చారు. రాష్ట్ర ఉత్తమ డాక్టర్‌గా మంచి ర్యాల జిల్లా నుంచి ఎంపికై బెంగళూ రులో జరిగిన హెల్త్‌కేర్ ఇన్నోవేషన్ సమ్మిట్ కార్యక్రమంలో పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్‌ను కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రానున్న రోజుల్లో జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్కల రవి, నల్ల శ్రీనివాస్, గోనె శ్రీని వాస్, అక్కల శేఖర్, పెట్టం భానేశ్ పాల్గొన్నారు.

మరి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఎట్లా..?

- ఇప్పటికే రూ. 2.93 కోట్ల విలువైన ఫిల్లర్లు, స్లాబు నిర్మాణం, ఇతర పనులు పూర్తి
- ఇదే స్థలంలో ఎంసీహెచ్ నిర్మించాలని మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం

మంచిర్యాలటౌన్, మార్చి 3: మంచిర్యాల పట్ట ణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుంది. కేసీఆర్ సర్కారు ప్రతి మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్లు నిర్మించాలని తలపెట్టి నిధులను సైతం మంజూరు చేసింది. ఈ మేరకు మంచిర్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న ఐబీలో ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఆవరణలో స్థలాన్ని కేటాయించి పనులు ప్రారంభించారు. ఇప్పటికే రూ. 2.93కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి. ఫిల్లర్లు, రెండతస్తుల్లో స్లాబులు, ఇతర పనులు పూర్త య్యాయి. పూర్తి స్థాయిలో భవనం పూర్తయి ప్రజ లకు అందుబాటులోకి రావాలంటే మరో రూ. 6.6 కోట్లు అవసరం ఉంది. గోదావరి ఒడ్డున ఉన్న మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్)ను ఇంటి గ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తున్న ప్రదేశంలోనే నిర్మించా లని, ఇప్పటివరకు నిర్మించిన మార్కెట్ భవనాన్ని రద్దు చేయాలని కోరుతూ మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిస్తున్నది. వర్షాకాలంలో ఎంసీహెచ్ మునిగిపో తున్నదని, ఈ హాస్పిటల్‌ను సురక్షితమైన ప్రాంతా నికి తరలించాలని, అందుకు అనువైన ప్రాంతం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తున్న ప్రాంతమేనని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు సూచించడంతో కౌన్సి లర్లు తీర్మానించారు. దీంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి.

మంచిర్యాలలో నిర్మాణ దశలో ఉన్న సమీకృత మార్కెట్ భవనం

పట్టణ వాసులకు మెరుగైన సేవలందించేందుకే కేసీఆర్ సర్కారు నిర్ణయం

పట్టణాల్లో ప్రస్తుతం ఉన్న మార్కెట్లు సరిపోకపో వడం, కొందరు రోడ్లపైనే విక్రయాలు సాగిస్తుం డడం, పార్కింగ్ స్థలాలు లేక ట్రాఫిక్ ఇబ్బందులు వస్తుండడంతో వీటన్నంటికీ శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణానికి కేసీ ఆర్ సర్కారు ప్రణాళికలు రూపొందించింది. పట్ట ణాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన, పరిశుభ్ర మైన మార్కెట్లను అందుబాటులోకి తీసుకురావ డమే లక్ష్యంగా మున్సిపల్ శాఖ చర్యలు చేపట్టింది. ప్రతి మున్సిపాలిటీకి ఒకటి చొప్పున అధునాతన భవనాలను నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రైతులు, వ్యాపారులు, వినియోగదారు లకు అన్ని రకాలుగా ఉపయోగపడేలా ఈ మార్కె ట్‌ను నిర్మించేలా డిజైన్లను రూపొందించారు. రాష్ట్రం లోని మున్సిపాలిటీల్లో కూరగాయలు, మాంసం అమ్మకాలు అధికంగా రోడ్లపైనే సాగుతున్నాయి. మార్కెట్‌లు ఉన్నా తక్కువ స్థలం ఉండడంతో రోడ్ల పైనే వ్యాపారాలు సాగిస్తుండడంతో అనునిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వీటితో పాటు రద్దీగా ఉండే వివిధ ప్రాంతాల్లోనూ పండ్లు, పూల వ్యాపారులు రోడ్లపైనే అమ్మకాలు సాగిస్తుండడంతో సమస్యలు వస్తున్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టు కుని కేసీఆర్ సర్కారులోని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లను నిర్మించాలని నిర్ణయిం చారు. వెంటనే స్థలాలను కేటాయించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. వెజ్, నాన్ వెజ్, పండ్లు, పూలు తదితర వ్యాపారాలన్నీ ఒకే చోట నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. మున్సిపాలిటీ కేంద్రాల్లో రెండు ఎకరాలకు పైగా స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు నిర్మించాలని ప్రతి పాదనలు రూపొందించారు. రూ. 7.20 కోట్లతో నిర్మించే సమీకృత మార్కెట్ భవంలో మొత్తం 142 స్టాళ్లు నిర్మించాలని నిర్ణయించారు. వీటిలో 96 వెజ్ మార్కెట్ స్టాళ్లు, 30 నాన్‌వెజ్ మార్కెట్ స్టాళ్లు, 18 పండ్లు, పూల స్టాళ్లు, విశాలమైన పార్కింగ్, బయో డైజెస్టర్, ఇంటర్నల్ పాత్‌వేస్, టాయిలెట్‌లు ఉండేలా ప్లాన్‌చేశారు. భూమినుంచి మూడు అడు గుల పైబడి ఎత్తులో ఉండే విధంగా ప్రతి స్టాల్‌ను నిర్మించాలని నిర్ణయించారు.

ఉత్సాహంగా బ్రిలియంట్ కిడ్జ్ వార్షికోత్సవం

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

దండేపల్లి, మార్చి 3 : దండేపల్లి మండలం లోని మేదరిపేట బ్రిలియంట్ కిడ్జ్ పాఠశా లలో ఆదివారం వార్షికోత్సవాన్ని ఉత్సా హంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా ఎంఈవో రవీందర్ మాట్లాడుతూ విద్యా ర్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల చైర్మన్ సిరిపురం సత్య నారాయణ, రీజినల్ మేనేజర్ శివరంజని, ప్రిన్సిపాల్ సౌమ్య, అధ్యాపకులున్నారు.

వంట సామగ్రి, దుప్పట్ల పంపిణీ

వంట సామగ్రి, దుప్పట్లను పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మణ్ గౌడ్

కోటపల్లి, మార్చి 3: కోటపల్లి మండలంలోని జనగామ గ్రామంలో ఇటీ వల అగ్ని ప్రమా దానికి గురైన చెన్నూర్ రవి కుటుంబ సభ్యు లకు మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఆర్థిక సాయాన్ని అందించారు. వాళ్ల పరిస్థితిని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మూల రాజిరెడ్డికి వివరించగా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వంట సామగ్రి, దుప్ప ట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు లక్ష్మణ్ గౌడ్, ఎంపీటీసీ తాళ్ల బాపు, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు

చెన్నూర్ రూరల్, మార్చి 3 : శివరాత్రి పండుగను పురస్కరించుకొని చెన్నూర్ మండలంలోని కత్తెరశాల గ్రామంలోని మల్లి కార్జున స్వామి ఆలయ ఆవరణలో బోనాలు సమర్పించి, పట్నాలు వేసి మొక్కులు చెల్లిం చారు. పండుగకు ముందుగానే భక్తులు మొక్కులు చెల్లించడం ఆనవాయితీ అని ఆలయ ఈవో తెలిపారు. భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలను కల్పించినట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సాధనబోయిన గోపి, కారెంగుల సతీశ్, పర మేశ్వర్ ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్‌గా అంకం నరేశ్

నరేశ్‌కు మిఠాయి తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, మార్చి 3: మంచిర్యాల మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా 20వ వార్డు కౌన్సిలర్ అంకం నరేశ్‌ను నియ మించారు. శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తన నివాసంలో మున్సి పల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సి ల్‌లో బీఆర్ఎస్ పార్టీ అనుసరించాల్సిన తీరు, పార్టీ విధివిధానాలను తెలిపారు. పదేళ్ల పాలనలో సాధిం చిన విజయాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ఎప్పటిక ప్పుడు ప్రజలకు వివరించాలని, సమస్యలపై గళమెత్తాలని, ప్రజాసమస్యలపై పోరాడాలని, ప్రజలకు అండగా నిలవా లని, అధికార పార్టీ చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ఎండగట్టడంతో పాటు ప్రజలకు వివరించాలన్నారు. తనపై నమ్మకంతో ఫ్లోర్‌లీడర్ పదవిని అప్పగించినందుకు మాజీ ఎమ్మెల్యేకు నరేశ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, నడిపెల్లి చారిట బుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు, కౌన్సిలర్లు హరికృష్ణ, గాదె సత్యం, బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేశ్, శ్రీరాముల మల్లేశ్, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

మంచిర్యాల అర్బన్, మార్చి 3 : మంచిర్యాల పట్టణంలోని వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామి పద, పద్య నీరాజనం పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని కవి సంపాదకులు సూదిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో తన్నీరు సురేశ్, అల్లాడి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, దండనాయకుల వామన్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- సీఐ శశిధర్ రెడ్డి

మాట్లాడుతున్న మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి

మందమర్రి, మార్చి 3: నేరాల నియంత్రణ, కేసుల ఛేద నలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధి లోని మేకల మండి ప్రాంతంలో రాజన్నల సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆది వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వందమంది పోలీసు సిబ్బం దితో సమానమని తెలిపారు. వీటి ఏర్పా టుతో నేరాలను నియంత్రివచ్చున్నారు. పోలీస్ సర్కిల్ పరిధిలోని అన్ని పట్ట ణాలు, గ్రామాల్లో ఏర్పాటు చేసుకునేం దుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కోరారు. సీసీ ఫుటే జీల ద్వారా నిందితులను గుర్తించి గంటల వ్యవధిలోనే పట్టుకోగలుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సహకారం సంఘం సభ్యులు జక్కుల శంకర్, మొగిలి, కనకయ్య, జక్కుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి, మార్చి 3: ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రజలకు సూచించారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాండ్ ఏరియాలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బం దితో కలిసి ఎమ్మెల్యే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గతంలో ప్రపంచ వ్యాప్తంగా పోలియో అంటే పెద్ద వ్యాధిగా భావించి ప్రజలు భయపడేవా రని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషి ఫలి తంగా పోలియో మహమ్మారి అంతమైందని చెప్పారు. రెండు రోజుల పాటు ఇంటింటికీ వైద్య సిబ్బంది వచ్చి పోలియో చుక్కలు వేస్తారని ప్రజలు వారికి సహకరించాలని తెలిపారు.

గృహజ్యోతి పథకం ప్రారంభం..మున్సిపాలిటీ పరిధి లోని 20వ వార్డు శాంతినగర్‌లో గృహజ్యోతి పథ కాన్ని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారం భించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని, అందులో భాగంగానే గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రమేశ్, సీహె చ్‌వో గంగాధర్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ కాంగ్రెస్ నాయకుల సొతుకు సుదర్శన్, బండి సదానందం, నోముల ఉపేందర్ గౌడ్, గుడ్ల రమేశ్, మహంత్ అర్జున్,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, మార్చి3: దండేపల్లి మండల కేంద్రంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఎంపీపీ గడ్డం శ్రీని వాస్, జడ్పీటీసీ గడ్డం నాగరాణి, వైద్యాధికారి సతీ శ్‌కుమార్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, తాళ్లపేట పీహెచ్‌సీ పరిధిలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ కంది హేమలత, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్, వైద్యాధికారి క్రాంతి కుమార్ పాల్గొని ప్రారంభించారు. వైద్య సిబ్బందితో పాటు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు విధులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దండేపల్లి, తాళ్లపేట పీహె చ్‌సీ మెడికల్ ఆఫీసర్లు ఆరోగ్య సిబ్బంది, అంగన్ వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

హాజీపూర్‌లో..

హాజీపూర్, మార్చి 3 : రాపల్లి గ్రామంలో చిన్నారు లకు పోలియో చుక్కలను ఎంపీపీ మందపెల్లి స్వర్ణ లత కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ సిబ్బంది, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండలంలో 88 శాతం పూర్తి..హాజీపూర్ మండ లంలో పల్స్ పోలియో కార్యక్రమం 88 శాతం పూర్త యినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు లహరి తెలిపారు. మండలంలో 1861 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలుండగా 1639 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మిగతా వారికి రెండు రోజుల్లో వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు ఆశ కార్యకర్తలు, అంగన్ వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

చెన్నూర్‌లో..

చెన్నూర్, మార్చి 3: చెన్నూర్ మున్సిపాలిటీ కార్యా లయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనాగిల్డా చిన్నా రులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యక ర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి రూరల్, మార్చి 3: పొన్నారం, వెంకటా పూర్ గ్రామాల్లో చిన్నారులకు జడ్పీటీసీ వేల్పుల రవి పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు గ్రామాల్లో క్యాంపులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల హెల్త్ సూపర్‌వైజర్ గ్లోరి, హరీశ్, సుజాత, రజిత, ఈద లింగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హాజీపూర్ : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ స్వర్ణలత

తాండూర్‌లో..

తాండూర్, మార్చి 3 : తాండూర్‌లో మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చిన్నా రులకు డాక్టర్ కుమారస్వామి పోలియో చుక్కలు వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అధికా రులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొని పోలియో చుక్కల మందు వేశారు. మండల వ్యాప్తంగా మూడు రూట్లు చేశామని, 21 బూత్‌లు, ఒక మొబైల్ టీం బృందాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. 94 శాతం పూర్తి చేశామని తెలిపారు. రెండు రోజుల్లో వంద శాతం పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య, గ్రామపంచాయతీల సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

చెన్నూర్ : చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

చెన్నూర్ మండలంలో..

చెన్నూర్ రూరల్, మార్చి 3: మండలంలో ప్రతి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిం చినట్లు అంగ్రాజ్‌పల్లి హెచ్ఈవో జగదీశ్ తెలిపారు. ప్రతి గ్రామంలో తిరిగి పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు వేస్తామని తెలిపారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, మార్చి 3: లక్షెట్టిపేట బస్టాండ్‌లో మున్సి పల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, తిమ్మాపూర్‌లో జడ్పీటీసీ ముత్తె సత్తయ్య చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో 4250 మంది ఐదేండ్లలోపు పిల్లలు న్నారని, 34 కేంద్రాలను ఏర్పాటు చేశామని వెంక ట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సతీశ్ తెలిపారు. 90 శాతం పూర్తి చేశామని, మిగిలిన చిన్నారులకు రెండు రోజుల్లో వేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ కేంద్రం వైద్యురాలు శ్రీజ, మున్సి పల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ కల్లెడ రాజశేఖర్, ఎంపీపీ దేవేందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, ఆయా మాజీ సర్పంచ్‌లు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధు లు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

నస్పూర్‌లో..

సీసీసీ నస్పూర్, మార్చి 3: నస్పూర్‌లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో పిల్లలకు వద్ద ఏఎ న్ఎంలు, ఆశ వర్కర్లు పోలియో చుక్కలు వేశారు. నస్పూ ర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వద్ద మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, కమిషనర్ సతీశ్, తదితరులు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్ర మంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ సమత, కౌన్సి లర్ సుమతీ మల్లేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి మండలంలో

బెల్లంపల్లిరూరల్, మార్చి 3: బెల్లంపల్లి మండలం లోని అన్ని గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది.

కాసిపేటలో..

కాసిపేట, మార్చి 3 : కాసిపేట మండలంలో 28 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి, 3137 చిన్నా రులకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి రవి కిరణ్ తెలిపారు.

జైపూర్‌లో..

జైపూర్, మార్చి 3: మండలంలోని జైపూర్, కుందారం ఆరోగ్య కేంద్రాలలతో పాటు బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లు, బస్తీ దవాఖానల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా పల్స్ పోలియో కార్యక్రమాన్ని సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైపూ ర్‌లో వైద్యులు అనిల్‌రావు, కుందారం వైద్యురాలు శ్రావ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లంపల్లి పట్టణంలో..

బెల్లంపల్లి, మార్చి 3 :పల్స్ పోలియో కార్యక్రమాన్ని బెల్లంపల్లి పట్టణంలోని కాంటా ఏరియా వద్ద చిన్నా రికి పోలియో చుక్కలు వేసి షంషీర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారి సుచిత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు సౌజన్య, పబ్లిక్ హెల్త్ మేనేజర్ మధు, కమ్యూనిటీ హెల్త్ అధికారి రవీందర్, డీపీఎంయూ రమేశ్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. పట్టణంలోని 34 వార్డుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కౌన్సిలర్లు, ప్రజాప్ర తినిధులు ప్రారంభించారు.

సింగరేణి

ఆర్కేపీ సీహెచ్‌పీ ఎలక్ట్రికల్ విభాగం తనిఖీ

తనిఖీ చేస్తున్న డీజీఎం ఎస్ రాజీవ్ ఓంప్రకాశ్ వర్మ, అధికారులు

రామకృష్ణాపూర్, మార్చి 3: గనుల రక్షణ తనిఖీలో భాగంగా రామకృష్ణాపూర్ సీహెచ్‌పీలోని ఎలక్ట్రికల్ విభాగం, సబ్ స్టేషన్లు, స్విచ్ స్టేషన్లు సంబంధిత మెషినరీని డీజీఎం ఎస్ రాజీవ్ ఓంప్ర కాశ్ వర్మ ఆదివారం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్కేపీ సీహెచ్‌పీలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌కు సంబంధించి పలు సూచనలు చేశారు. ఎలక్ట్రికల్‌లో రక్షణకు ఎక్కడా కాంప్ర మైజ్ కావద్దని లోటో, గ్రూప్ లోటో నేమ్ ప్లేట్, డేంజర్ ప్లేట్ అన్ని రక్షణ సూత్రాలను తప్పని సరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఎస్ రాజీవ్ ఓంప్రకాశ్ వర్మ, ఏజీఎం ఈఅండ్ఎం) నాగరాజు, ఎస్వో జయంత్, సీహెచ్‌పీ డీజీఎం బాలాజీ భగవతీ ఝా, డీవైఎస్ఈ చంద్రమౌళి, అశోక్‌రెడ్డి, ఎల క్ట్రికల్ సూపర్‌వైజర్ గంగాధర్, వేణు, మెకానికల్ సూపర్‌వైజర్ కల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంవీటీసీలో సామగ్రి చోరీ

మందమర్రి, మార్చి 3: సింగరేణి మందమర్రి ఏరియాలోని పాల చెట్టు ఏరియాలో గల సింగరేణి మైన్స్ వొకేషనల్ ట్రైనింగ్ సెంట ర్(ఎంవీటీసీ)లో మోడల్ సామగ్రి చోరీకి గురైంది. ఎంవీటీసీలో ఉద్యోగులకు పని ముట్లు, యంత్రాలతో శిక్షణ ఇస్తారు. శిక్షణ అనంతరం సామగ్రిని భద్రపరిచే గదికి రెండు నెలల క్రితం మర మ్మతులు చేపట్టారు. దీంతో రాడ్స్, డ్రిల్ బిట్స్, సపోర్టింగ్ రాడ్స్, ఓవర్ హెడ్ ప్రొజెక్టర్లు, ట్రేలు తదితర సామగ్రిని ఎంవీటీసీ ఆవ రణలోనే ఉంచారు. దీన్ని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు ఎంవీటీసీ చుట్టూ ఉన్న ఫెన్సింగ్‌ను తొలగించి సామగ్రిని ఎత్తుకె ళ్లారు. అందులో కొంత సామగ్రిని చెట్ల పొదల్లో దాచారు. దాన్ని గమనించిన రెండు రోజుల క్రితం సింగరేణి సెక్యూరిటీ విభాగం(ఎస్ అండ్ పీసీ) అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అయిన ప్పటికీ సుమారు రెండు టన్నుల ఇనుప సామగ్రి చోరీ అయి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. మరమ్మతులు పూర్తయి నప్పటికీ సంబంధిత అధికారులు, సిబ్బంది సామగ్రిని గదిలోకి తరలించడంలో నిర్లక్ష్యం చేశారని ఆరోపణలు వస్తున్నాయి. చోరీ విషయం పై మందమర్రి ఎస్ఐ రాజశేఖర్‌ను సంప్రదించగా తమకు ఎలాంటి సమాచారం లేదన్నారు. టన్నుల కొద్ది సామగ్రి దొంగలపాలైనా పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని పలు వురు ప్రశ్నిస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

విప్లవ పార్టీల విలీన సభకు తరలిన నాయకులు

మంచిర్యాల రైల్వేస్టేషన్ నుంచి బయలుదేరుతున్న నాయకులు

మంచిర్యాలటౌన్, మార్చి 3: ఖమ్మంలో జరుగబోయే మూడు విప్లవ పార్టీల విలీన మహాసభల్లో పాల్గొనేందుకు మంచిర్యాల నుంచి సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ నాయకులు ఆదివారం బయలుదేరి వెళ్లారు. వీరంతా మంచిర్యాల రైల్వేస్టేషన్‌నుంచి బయలుదేరి ఖమ్మం చేరుకోనున్నారు. మూడురోజుల పాటు జరిగే మహాసభల్లో పాల్గొననున్నట్లు ప్రజాపంథ పార్టీ జిల్లా కార్యదర్శి జాడి దేవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 18 రాష్ట్రాలనుంచి మూడు విప్లవ పార్టీలు ఒకే వేదికగా ఒక్కటవ్వబోతున్నాయని, ఇందులో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ, పీసీసీ సీపీఐ ఎంఎల్, సీపీఐ ఎఎల్ రెవల్యూషనరీ పార్టీలు ఉన్నాయని, దేశ వ్యాప్తంగా ఒకే విప్లవ పార్టీ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్‌గా ఆవిర్భవించబోతున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం విద్య, ఉద్యోగాలు, ఉపాధిని గాలికి వదిలేసి కేవలం బడా కార్పొరేట్, మతతత్వ శక్తులకు ఎర్ర తివాచి పరుస్తుందని విమర్శించారు. ఇక్కడి నుంచి తరలివెళ్లిన వారిలో పార్టీ సభ్యులు పురంశెట్టి బాబు, చింతపురి బాపురావు, లక్ష్మీకాంత్, ఉప్పులేటి సురేశ్, ఏదుల సుగుణ, తదితరులున్నారు.

సీనియర్ సిటిజన్స్‌కు క్రీడాపోటీలు

స్పీడ్ వాకింగ్‌లో పాల్గొన్న సీనియర్ సిటిజన్లు

బెల్లంపల్లి, మార్చి 3 : తిలక్‌స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఆదివారం తిలక్‌గ్రౌండ్‌లో నిర్వహించిన సీనియర్ సిటి జన్ అథ్లెటిక్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 800 మీటర్ల స్పీడ్ వాకింగ్, 100, 200 మీటర్ల పరుగుపందెం, షార్ట్‌పుట్ పోటీలు నిర్వహించారు. గైని అన్నపూర్ణ జ్ఞాపకార్థం నిర్వహించిన పోటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీ నర్ నాతరి స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, ఎర్ర సువర్ణ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు రాజ్‌మహ్మద్, బలరాం, నగేశ్‌కుమార్, వాకర్స్ సభ్యులు రత్నం రాజన్న, రంగ రామన్న, కందుల శ్రీనివాస్, గంట శ్రీనివాస్, కనకయ్య గౌడ్, విద్యాసాగర్, క్రీడాకారులు ముత్తె వెంకటరాజం, గైని మల్లేశ్, కందుల సత్తయ్య, సారయ్య, రత్నం ఐలయ్య, నాగుల లింగయ్య, ఎరుకుల సుందర్‌రావు, కజ్జం రమేశ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమావేశంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

రామకృష్ణాపూర్, మార్చి 3: శ్రీరాంపూర్‌లోని సాందీపని హైస్కూల్ 2006-2007 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు క్యాత నపల్లి మున్సిపాలిటీ 9వ వార్డులోని బొక్కలగుట్ట గాంధారి ఖిల్లాలో ప్రాంతంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం మర ణించిన గురువులు స్నేహితులను జ్ఞాపకం చేసుకొని మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యా ర్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.